रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. ३<br>No. 3<br>సంఖ్య 3 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | सोमवार<br>Monday<br>సోమవారము | २५ जून, २००१ / आषाढ, १९२३ शक<br>25th June, 2001 / Ashada, 1923 Saka<br>25 జూన్, 2001 / ఆషాఢ, 1923 శక | खंड १२<br>Vol. 12<br>సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :-

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లైయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్‌వర్ట్స్ మ్యారేజ్ డిసాల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది పోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కఛిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ములస్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# క్లెయిము చేయబడని డిపాజిట్ల చట్టము, 1866

## (1866 లోని 25వ చట్టము)

(11 జూలై, 1866)

### ఫోర్టు విలియమ్సు, మద్రాసు మరియు బొంబాయి ఉన్నత న్యాయస్థానములలో డిపాజిటు చేయబడిన కొన్ని సెక్యూరిటీలను, డబ్బును భారత ప్రభుత్వమునకు అంతరణ చేయుటకైన చట్టము

ఫోర్టు విలియమ్సు, మద్రాసు మరియు బొంబాయి ఉన్నత న్యాయస్థానములలో లేక క్రమముగా అత:పూర్వపు కలకత్తా, మద్రాసు, మరియు బొంబాయి సర్వోన్నత న్యాయస్థానములలో వేయబడిన దావాల నిర్వహణలో సదరు ఉన్నత న్యాయస్థానములందు డిపాజిటు చేయబడి ఇప్పుడుగాని ఇకముందుగాని, ఇరువది సంవత్సరములకు లేక అంతకుమించిన కాలావధివరకు, ఆ కాలావధిలో వానికై ఎట్టి క్లెయిము చేయబడుట గాని మంజూరు అగుటగాని జరుగక అట్టి డిపాజిటులో నున్నట్లు కనిపించెడి కొన్ని సెక్యూరిటీలను, డబ్బు మొత్తములను ప్రభుత్వ సాధారణ ప్రయోజనములకై భారత ప్రభుత్వమునకు అంతరణచేసి చెల్లించుట ఉపయుక్తమైనందున, ప్రస్తావన.

ఇందుమూలముగ ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. సదరు ఉన్నత న్యాయస్థానములందుగాని, క్రమముగా అత:పూర్వపు కలకత్తా, మద్రాసు మరియు బొంబాయి సర్వోన్నత న్యాయస్థానములందుగాని వేయబడిన దావాల నిర్వహణలో, సదరు ఉన్నత న్యాయస్థానములందుగాని వానిలో దేనియందుగాని డిపాజిటు చేయబడి, ఇప్పుడుగాని ఇకముందుగాని, ఇరువది సంవత్సరములకు లేక అంతకు మించిన కాలావధివరకు, ఆ కాలావధిలో వాటికై ఎట్టి క్లెయిము చేయబడుటకాని మంజూరు అగుటకాని జరుగక అట్టి డిపాజిటులోనున్నట్లు కనిపించెడి అన్ని సెక్యూరిటీలను, డబ్బు మొత్తములను ఆ న్యాయస్థానపు ప్రధాన కార్యస్థానము ఏ రాజ్యములో కలదో ఆ రాజ్య ప్రభుత్వమునకు అంతరణచేసి చెల్లించవలెను. ఉన్నత న్యాయస్థానములలో డిపాజిటు చేయబడి ఇరువది సంవత్సరముల వరకు క్లెయిము చేయబడకుండ ఉన్నట్టి డబ్బు ప్రభుత్వమునకు అంతరణ చేయుట.

2. ఎడ్మినిస్ట్రేటర్ జనరల్ చట్టము, 1867 (1867 లోని 24వ చట్టము) మరియు రద్దు చట్టము, 1874 (1874 లోని 16వ చట్టము) ద్వారా రద్దు చేయబడినది. స్ట్రైట్సు సెటిల్మెంట్ల సర్వోన్నత న్యాయస్థానపు ఉత్తరువు క్రింద నిర్వహింపబడిన లేక బెంగాల్ ఎడ్మినిస్ట్రేటర్ జనరల్ బాధ్యత వహించిన ఎస్టేటుల యొక్క ఆదాయములు.

దావా జరుగుచున్నప్పుడు అంతరణ చేయబడరాదు.

3. పైన చెప్పబడిన సెక్యూరిటీల, డబ్బు మొత్తముల, లేక ఆదాయములను గూర్చి ఇదివరకే వేయబడిన లేక వాటి విషయమున ఇకముందు వేయబోవు ఏదేని దావా జరుగుచున్నప్పుడు, వాటి అంతరణకుగాని చెల్లింపునకు గాని ఈ చట్టములోని దేదియు ప్రాధికారమొసగదు.

తర్వాత క్లెయిము స్థాపించబడినపుడు తిరిగి చెల్లింపు.

4. ఈ చట్టపు నిబంధనల క్రింద ఏదేని ప్రభుత్వమునకు అంతరణచేసి చెల్లింపబడిన సెక్యూరిటీల, డబ్బు లేక ఆదాయములలో ఏ భాగమునకైనను ఇకమీదట క్లెయిము చేయబడి, ఈ చట్టము యొక్క 1వ పరిచ్ఛేదము క్రింద అంతరణ చేయబడి చెల్లింపబడిన సెక్యూరిటీల, డబ్బు విషయములో అట్టి క్లెయిము ఏ ఉన్నత న్యాయస్థానము నుండి అంతరణ చేయబడినదో ఆ ఉన్నత న్యాయస్థానము తృప్తి చెందునట్లుగా స్థాపింపబడినచో, ఆ న్యాయస్థానపు ప్రధాన కార్యస్థానము ఏ రాజ్యములో కలదో ఆ రాజ్యప్రభుత్వము, క్లెయిముదారుకు పైన చెప్పిన విధముగా అంతరణ చేయబడి చెల్లింపబడిన అసలు మొత్తమును లేక అందులో ఎంతవరకు క్లెయిముదారుకు యివ్వవలయునని తేలినదో అంతవరకు చెల్లింపవలెను.